REGD. NO. M. 3152 వెల 3 అణాలు ESTD 1930.

సంపుటి — 24
సంచిక — 13
★
28—3—52
శుక్రవారం

# జమీన్ రైతు

## THE ZAMIN RYOT, NELLORE

వ్యవస్థాపక సంపాదకుడు: నెల్లూరు వెంకటరామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# మద్రాసు శాసనసభ కాంగ్రెస్‌పార్టీకి రాజానాయకత్వం: ఏ.బి. షెట్టి అధ్వర్యాన మంత్రివర్గం?

## పెప్సూ, తిరువాన్కూర్ అనుభవాలతర్వాతగూడా తప్పుదారిత్రొక్కడం?



భారతదేశ అధ్యక్షపదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయింపబడ్డ
శ్రీ రాజేంద్రప్రసాద్



భారతదేశ ఉపాధ్యక్ష పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయింపబడ్డ
శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్

మద్రాసులో తగినబలం లేకపోయినా కాంగ్రెసు మంత్రివర్గాన్ని నిర్మించవలసినట్లు కలకత్తాలో కాంగ్రెస్ అగ్రనాయకులుగూడా నిర్ణయించారు. ఇక శాసనసభ కాంగ్రెస్ పార్టీనాయకుని ఎన్నిక, ఆ తర్వాత మంత్రివర్గనిర్మాణం చకచకా సాగిపోతాయి.

ఇప్పుడు మద్రాసు రాజకీయవర్గాలలో వినవస్తున్న దానినిబట్టి, ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీనాయకుడుగావున్న కుమారస్వామిరాజాగారే తిరుగా నాయకుడుగా ఎన్నుకోబడవచ్చునని, కాని మంత్రివర్గనిర్మాణ బాధ్యతనుమాత్రం ఆయన తీసుకోకుండా, ఇప్పుడు మంత్రిగావున్న ఏ. బి. షెట్టికి ఆబాధ్యత అప్పగించవచ్చునని తెలుస్తున్నది. ఇది ఎంతవరకు యదార్థమో వేచిచూడవలసివుంటుంది.

కలకత్తా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశానికి పోతూ మద్రాసు మంత్రివర్గ నిర్మాణవిషయంలో సంజీవరెడ్డిగారు గావించిన ప్రకటనను, కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ముద్ర వేసింది. మద్రాసులో కాంగ్రెసే మంత్రివర్గాన్ని నిర్మించాలని సూచించింది.

గత కొన్ని వారాలుగా ఒక్క జమీన్ రైతే గాకుండా, రాష్ట్రంలోని అన్ని పత్రికలు, వర్గాలు సూచించిన మిశ్రమమంత్రివర్గనిర్మాణం ప్రసక్తి విస్మరించబడింది.

చెన్నరాష్ట్రంలో అన్ని పార్టీల కంటే కాంగ్రెసు అత్యధిక స్థానాలు పొందినదనే విషయంలో ఎవ్వరూ కాదనరు. దానివల్లనే, గాంధీజీ సిద్ధాంతాలకు, ప్రజాస్వామిక ధోరణికి కట్టుబడివుండే కృషీకార్ పార్టీ లాంటి గూడా మా అభిప్రాయాన్ని వెలిబుచ్చాము.

కాని కాంగ్రెస్ నాయకులు ఇవన్నీ లెక్కచేయలేదు. బలం లేకపోయినా మేము మంత్రివర్గాన్ని స్థాపిస్తాము, మీరు సహాకరిస్తే సహాక

## కాంగ్రెస్ ఈధోరణివల్ల ఒక్క కాంగ్రెసేగాక తక్కిన ప్రజాస్వామిక పార్టీలుగూడా బలహీనమౌతాయి

పాటితో ఒక అభిప్రాయానికి వచ్చి మంత్రివర్గాన్ని నిర్మించే బలం, శక్తి ఒక్క కాంగ్రెసుకు తప్ప తక్కిన ఏ పార్టీకి లేదని మేమిదివరకే వుద్ఘాటించాము. కాని ఎవ్వరి సహాయ, సహకార, సానుభూతులు లేకుండా కాంగ్రెసు ఒక్కటే మంత్రివర్గ నిర్మాణానికి పూనుకోడం క్షేమకరంగా వుండదని, అతి ప్రమాదకరమని రించండి, లేకుంటే చింతలేదని విపరీతధోరణిలో కాంగ్రెసు నాయకులున్నారు.

ఏ రాజకీయ పార్టీ కలిసిరాకపోయినా, స్వతంత్రులు తప్పక కలిసి రాగలరని, వారికి అన్యమార్గం లేదని మన నాయకుల భావా లయినట్లుగా తోస్తుంది. కాని పెప్సూ కాంగ్రెస్ పార్టీనుండి సభ్యులు నిష్క్రమించింది, మంత్రి

● 4 వ పుట చూడండి

## చల్లపల్లి రాజకీయ పాఠశాల

ఆంధ్రకృషీకార్ లోక్‌పార్టీ అధ్వర్యాన ఏప్రిల్ 15 తేదినుండి కృష్ణాజిల్లా చల్లపల్లిలో రాజకీయ పాఠశాల జరుగుతుంది. ఆచార్య రంగాగారు పాఠశాలలోవుండి వివిధ సమస్యలపై శిక్షణయిస్తారు. ఈనాటి ప్రత్యేక పరిస్థితులలో ఏఏ రంగాలలో ఏఏ సమస్యలపై ఏ దృక్పథాన్ని కలిగివుండాలో, ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు వగైరా సమస్తం బోధించబడుతాయి.

ఈ పాఠశాలకు మనజిల్లానుండిగూడా విద్యార్థులు హాజరై తగిన శిక్షణపొందడం అవసరం. కావున పై పాఠశాలకు పోగోరువారు వెంటనే నా పేరటికి వ్రాయగోరెద. ఉత్సాహవంతులైన యువకులు ముందుకువచ్చి, పాఠశాల జయప్రదంగా జరుగుటకు ఇతర జిల్లాలతోపాటు మన జిల్లా సహకారంగూడా ఇస్తారని ఆశిస్తాను.

—నెల్లూరు శ్రీరామమూర్తి
C/o జమీన్ రైతు
170 తిప్పరాజువారివీధి
నెల్లూరు.

ఆంధ్రదేశమున అఖండఖ్యాతి నార్జించిన
బందా బృందముతో

5-4-52 తేది రాత్రి 10 గం॥కు టౌన్‌హాలులో

ఏలూరు ప్రభాత థియేట్రికల్స్‌వారిచే

# వెంకటేశ్వర మహాత్మ్యం

బందా కనకలింగేశ్వరరావు – గుడిపెల్ల మున్నారావు,
ఏ. వి. రంగారావు – మద్దాళి రామచంద్రరావు,
శ్రీమతి పూర్ణిమ – విజయలక్ష్మి.

రేట్లు:- రూ. 5, 3, 2, 1.

నందన సంవత్సర ఫలితములు ★★★

# యుద్ధంలేకపోయినా దేశానికి శత్రుభయం !

● పంటలు సామాన్యముగా ఉండును
● సకాల వర్షాభావంవల్ల పంటలనష్టం
● చోర దేశోపద్రవబాధలధికం
● సమష్టిన ప్రజలు సుఖముగవుందురు

## సమష్టి మంచి

జగల్లగ్నము వృషభమై, లగ్నాధిపతి శుక్రుడు లాభమందున్నవాడై, ధనాధిపతి బుధునితో కూడియుండుటవలన, అంగారకుడు వక్రియై లగ్నమును చూచుచుండుటవలను, లగ్నమేగ్రహములు చూచుచుండుటచేతను, దేశము, ప్రజలు, సుఖముగాను, సుభిక్షముగాను, ఆరోగ్యముగాను వుందురు.

## సమష్టి చెడు

కాని లగ్నాధిపతిని క్రూరగ్రహములు చూచుటచేతను, సుఖాధిపతి రవి ఉచ్చస్థితుడైనను, వ్యయమందు అంగారకునిచే చూడబడుచూ వుండుటచేతను, లాభాధిపతి యగు గురువు అస్తమించి వ్యయమందు రవితో కలిసివుండుటవలనను, సోదరాధిపతియగు చంద్రుడు సప్తమ కేంద్రస్థితుడైనను, నీచమందుండి శనిచే చూడబడుటచేతను, శత్రుస్థానమందు శని వుండుటచేతను, ఈ సంవత్సరమున వ్యయమధికము, సుఖ మల్పముగ వుండును. సౌభాగ్యవ్యయస్థానము రిక్త ప్రజలలో వైరము లధికమగును. ప్రభుత్వము సేవల కారకులగు ఖర్చులు చేయును. ఇతర దేశముల ధనము మన దేశమునకుండును. యుద్ధములు లేకున్నను, శత్రుభీతి బహుళముగ వుండును. కార్యసాధనము అతి నిదానముగా అమిత ధనవ్యయ చే జరపబడును. వర్షములు బాగుగా కురియును. ఆషాఢ మాసమునకు క్రింద ప్రజలకు కొంత కష్టముండును

## వర్షాలు

చైత్ర వైశాఖములయందు పూర్ణ సమృష్టియు, జ్యేష్ఠాషాఢములయందు ఖండ వృష్టియు, శ్రావణమున కొంతప్రదేశమున సువృష్టియు, కొంత దేశమున ఖండ వృష్టియు, భాద్రపదాశ్వయుజములయందు దధికవృష్టియు, కార్తికమున సామాన్య వృష్టియు, మార్గశిరమున శీతాతిశయ వృష్టియుగల్గి నదీనదములు చక్కగా ప్రవహించును.

## పంటలు

తెల్లధాన్యములు వడ్లు, కొర్ర పెసలగు తెల్ల పైర్లు సాధారణ ఫలితములగును. మన్యాలు, వేరుశనగ, గోధుమలు, జొన్న, కంది మొదలగునవి 8 పాదములు ఫలించును. పెసలు, మినుములు మొదలగు నల్లధాన్యములు అర్ధఫలితమగును.

## సమష్టి ఫలాలు

మనకు రాజ్య సస్యాధిపతియై, ధాన్యాధిపతి చంద్రుడై, రసాధిపతి శుక్రుడై, పశుపాలక స్థానసంరక్షకాధికారిత బలశుక్రుడై, జగల్లగ్న వర్షలగ్న గురు, శని చారఫలములు శుభాశుభ మిశ్రమై ఉండుటవలన అన్ని దేశములయందు ప్రజలు సుఖశాంతులగనుందురు. సకాలక్షేత్రానుకూలవృష్టి కల్గును. దేశము సుభిక్షమైవుండును.

కాని మంత్రి రవియై, సైన్యాధిపతి మేఘాధిపతి శనియై, రసాధిపాయుడు అంగారకుడై, దివాన్ప్రతినిధికి ... గురు శని సమసప్తక ... సమయముగ్గాడి రోగములవలన ప్రజలకోఠ్యసర్వ ... కలాములకే గాసిచెందినను, శ్రీ ప్రభువులకోఠ్యసర్వ ... యై ఆనందముగ వుందురు.

కొంతదేశమున సస్యానుకూల వృష్టియు, కొంతదేశమునం దధిక వృష్టియు కల్గినను, సకాల వర్షాభావముచే సస్యాదులకు నష్టము కల్గును.

అగ్ని, మారణాస్ఫోటకాదుల బీధ స్వల్పమైనను చోర దేశోపద్రవాది బాధ లధికముగ వుండును

మూడు భాగముల వర్షము, రెండు భాగముల గాలియుకల్గియు ధాన్యసస్యములకన్న ఇతర సస్యములు సమృద్ధియై పంటలు 5 పీసములధికముగా ఫలించును.

రాజా బుధః—మంత్రీ రవిః—సైన్యాధిపః శనిః—సస్యాధిపః బుధః—ధాన్యాధిపః చంద్రః—అర్ఘాధిపః శనిః మేఘాధిపః శనిః రసాధిపః—కుజః—నీరసాధిపః శుక్రః—పశునాయకః బలభద్రః

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

# లఘువిమర్శలు....

## బస్‌రూట్లు ఏలం

ఇప్పుడు అమలులోవున్న బస్ పర్మిట్ల పద్ధతివల్ల కాంగ్రెస్ అప్రతిష్ఠపాలైనదని గుర్తిస్తూ, ఆ విధానాన్ని మార్చివేయాలని శ్రీ పార్లమెంటు సభ్యుడు శ్రీ రఘురామయ్యగారు అంటున్నారు.

ఈనాటికైనా, బాధ్యతగల ఒక కాంగ్రెస్ వాదైనా ఈ సత్యాన్ని గమనించడం శుభసూచకమే! మద్రాసు రాష్ట్రంలో మంత్రివర్గం మూకాగా వ్యవహరిస్తుండిన కాంగ్రెస్‌లోని ఒక గ్రూపు బలపడుటకు, మద్రాసు మంత్రివర్గం అప్రతిష్ఠ పాలగుటకు ఈ బస్‌రూట్లు ఎంతో దోహదమిచ్చాయి. అందువల్లనే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని హోదాలో ఆచార్య రంగా పర్మిట్ పద్ధతిని మార్చి, ఏలం పద్ధతిని ప్రవేశపెడితే అటు ప్రభుత్వం బొక్కసానికి లాభము, ఇటు కాంగ్రెసు పరువు నిలవడం - రెండు వుపయోగాలున్నాయని సూచించారు. ఆ అభిప్రాయాన్నే మేము ఆరు నెలల క్రితం (చూడు 'జమీన్‌రైతు' 31-8-51) ఎన్నికల ముందు వుద్ఘాటించాము. కాని ఆ సూచనలు అధికారంలోవున్న వారికి రుచించలేదు. దాని ఫలితం, ఎన్నికలలో కాంగ్రెసు పతనహేతువుల్లో అదొక ముఖ్యకారణమైంది. ఈనాటికైనా పదవులలోవున్న నాయకులు, ఏలం పద్ధతిని ప్రవేశపెట్టుటనుగూర్చి ఆలోచిస్తారా?

## పత్రికాధిపతులకు ప్రాతినిధ్యం

అనారోగ్య కారణంతో పార్లమెంటుపోటీ నుండి విరమించుకొన్న మేధావి డాక్టరు పట్టాభి సీతారామయ్యగారిని, మొదటినుండి కాంగ్రెసుతో సుశిక్షితమైయుండిన 'ఆంధ్రపత్రిక' సంపాదకులు ప్రకాశ్‌గారిని, నాటి 'నేషనల్ హెరాల్డు' నేటి కాంగ్రెసు పత్రిక సంపాదకుడుగా, నెహ్రూ అభిమానిగావుంటున్న కోటంరాజు రామారావు - ఈ ముగ్గురు ఆంధ్రదేశం నుండి స్టేట్ కౌన్సిలుకు కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయింపబడ్డారు.

ఇద్దరు పత్రికా రచయితలకు అవకాశమిచ్చి గౌరవించినందుకు పండిట్ నెహ్రూను, కాంగ్రెసును అభినందిస్తున్నాం!

కాని, నిష్పాక్షికదృష్టితో సమస్యలను పరిశీలించగలిగిన జర్నలిస్టులకు ఒక పార్టీ ఆశ్రయం ఇవ్వడానికంటే, పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు అవకాశమిచ్చినట్టుగానే, ప్రజాభిప్రాయాన్ని అందరికంటే అధికంగా వ్యక్తంచేయగల జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఏర్పాటుచేసేవిధంగా రాజ్యాంగాన్ని సవరించడం సముచితంగావుండేదని మా అభిప్రాయం.

## మద్యనిషేధం

## శ్రీ గోపాలరెడ్డిగారి సూచన

నిర్మొగమాటపు మాటలకు నిలయం మాజీ ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి. అది తనకు నష్టదాయకమని తెలిసినా, ముక్కుకు సూటిగా పోయే తత్వం ఆయనది. కేవలం మంత్రిగా విరమించిన వెంటనే మద్యనిషేధం లాంటి సమస్యలపైన అలాంటి అభిప్రాయాన్ని వెలిబుచ్చి వుండడం. కాని ఆయన ఆ అభిప్రాయంలో ఎంతో వాస్తవికత వుంది. అందులో ఎన్నికలలో గడించిన అనుభవాన్ని పునస్కరించుకొని వెలిబుచ్చిన ఈ అభిప్రాయం అతి వాస్తవికతతో కూడి ఉన్నదనే వుంటుంది.

మద్యనిషేధం ఆశయం మంచిదన్నదానిపట్ల రెండు అభిప్రాయాలు లేవు. కాని దేశం వున్న ఆర్థిక దశలో వున్నప్పుడు ప్రభుత్వ ఆదా...

● 5వ పేజీలో


విశాలాంధ్రలో

ఏప్రెల్ 2 తేది మొదలు



# వెంకటగిరి సూళ్లూరుపేట తాలూకాలలో క్షామం

## పాతఫసలీల శిస్తుబాకీల వసూళ్లు ఆపించవలసిందిగా రాయబారం

గతవారంలో వెంకటగిరి, సూళ్లూరుపేట రైతులతరఫున శాసనసభ్యుడు శ్రీ వెంకట స్వామిరెడ్డి జిల్లా కలెక్టరును నెల్లూరులో కలుసుకొని, ఆ రెండు తాలూకాల క్షామ పరిస్థితుల వివరించి, నివారణకు తగిన సూచనలు పొందు పరుస్తూ ఒక మెమొరాండం సమర్పించారు.

రెండుతాలూకాలు జమీన్‌దారీప్రాంతమని, వర్షాధారము, చెరువుల పాడువలనప్పుడే చేయ విషంగా నీటివసతిలేదని, గత 4, 5 సంవత్సరాల నుండీ పంటలుపండక రైతులస్థితి దుర్భరంగా వుందని, బతుకుతెరువులేక కొన్నిగ్రామాల నుండి ప్రజలు వలసపెట్టుకున్నారని, ఈ పరిస్థితుల్లో ఆరైతాంగానికి సత్వరసహాయం అందచేయవలసిన ఆవశ్యకతనుగూర్చి నొక్కి చెప్ప బడిందని ఆ నివేదికలో తెలియజేయబడింది.

కాటకానికిగురై, క్రుంగిపోయిన రైతాంగాన్ని, 1356, 57, 58 ఫసలీలలో జమీన్‌దారుకు చెందవలసిన శిస్తులకోరకు నిర్బంధిస్తున్నారని, ఎకరాకు రూ 40 ల చొప్పున ఆ మూడు ఫసలీలకు శిస్తులు చెల్లించుకోవలసి వుంటుందని, పైవివరించినట్టుగా దీనస్థితిలో వున్న రైతులు శిస్తులు చెల్లించలేరని, అందువల్ల పై శిస్తులవసూళ్లు ఈసంవత్సరం వాయిదా వేయిస్తూ ఎస్టేట్ మేనేజరుకు వుత్తర్వు కంప వలసిందిగా ఆనివేదికలో కోరారు.

క్షామ నివారణకు తీసుకోవలసిన చర్యలను సూచిస్తూ, గత అయిదుసంవత్సరాలు పంటలు లేక చితికిపోయిన వ్యవసాయదార్లు ఈ పంటత్వరం నెక్కించే స్థితిలోలేరని, కావున శిస్తు రమిషన్లు మంజూరుచేస్తూ, చెరువులు, పంటకాల్వల మరమ్మత్తు వగైరా చర్యలు జరపాలని సూచించారు. ఇంకాకూడా—

(1) పాటక జనానికి పనిపాటలు చూపించ డానికి రోడ్డుపనులు ప్రారంభించాలని

(2) క్రొత్త బావులకు సబ్సిడీ, పాతబావుల మరమ్మత్తుకు సహాయం చేయాలని, బావులు త్రవ్వని కారణంగా సబ్సిడీ ముజరా కాకట్టు టను నిలపాలని, ఇతర వ్యవసాయ ఋణాల వసూళ్ళు కూడా వాయిదా వెయ్యాలని.

(3) ఈ ప్రాంతమంతా పెట్టకాబట్టి, బోరింగు పెట్లు అధికంగా సరఫరా చెయ్యాలని.

> ### ధాన్యం దొంగరవాణా అరికట్టబడింది...ఇక..
>
> ---
>
> ఇంతవరకు ధాన్యం దొంగరవాణా జరగడం ప్రజలు అదనపని చక్కగాజరిగింది. దొంగరవాణా నశించింది. ఇందుకు పేద కూలీలను అభినందిస్తున్నాను. ఇక అధికారుల, ఉద్యోగుల లంచగొండితనాన్ని రూపుమాపవలెను. వీరిని పట్టుకొనుటకు ప్రజలే సి. ఐ. డి. లను నియమించి ఉచ్చులను పన్నవలెనని నాసూచన. ఇదినేరము గాదు.
>
> —పెన్నేకంటి రాఘవయ్య. (గాంధీగారి కాంగ్రెస్)

(4) బావులలో నీరు తోడుకునే పంపింగు సెట్లు కూడా విరివిగా ఇవ్వాలని, వ్యవసాయ ఋణాలు అధికంగా మంజూరు చెయ్యాలని.

(5) వ్యవసాయ ఋణాలు మంజూరు చేయుటలో కాలయాపన జరగకుండా చూడాలని ఆలస్యమైన ఎడల ఇచ్చిన సహాయం నిరుపయోగం కాగలదని.

(6) ఆహార పరిస్థితి క్లిష్టంగా వున్నది కాబట్టి రెండు తాలూకాలలో రిలీఫ్ షాపులు విస్తృతం గావించాలని.

(7) పశుగ్రాసం మేత, వ్యవసాయానికి విత్తనాలు సరఫరా చేయాలని మెమొరాండంలో తెలియజేశారు.

క్షామ నివారణ చర్యల క్రింద తీసుకోవల సిన రోడ్లు, ఇరిగేషన్ పనులు వివరంగా తెలియజేయబడినవి. వాటి వివరం మరొకసారి.

## రాపూరు పరిస్థితినిగూర్చి రివిన్యూమంత్రికి నివేదిక

### రాపూరు తాలూకా పరిస్థితి

---

#### శాసనసభ్యుడు దశరథరామయ్యగారి సూచనలు

---

రాపూరు శాసనసభ్యుడు శ్రీ దండిమూడి దశరథరామయ్యగారు ఆ తాలూకాలోని కాటక పరిస్థితులను గూర్చి, క్షామ నివారణ కార్యక్రమాన్ని గూర్చి ఫిబ్రవరి 24, మార్చి 6, 22 తేదీలలో మూడు వుత్తరాల ద్వారా రివిన్యూమంత్రికి తెలియజేశారు.

తాలూకాలో పంటలు పోవడానికి తోడుగా, కూలివాళ్లకూడా లేక పాటకజనం పడరానిపాట్లు పడుతున్నారని, తాలూకాలోని కూలీలకు జీవనాధారమైన మైకా పరిశ్రమ మందగించడంవల్ల, చాలగనులలో పనులు నిలిపి వేయడం వలన, ఆ ప్రాంతప్రజలకు జీవనం గడవడమే కష్టమైందని, కాబట్టి ప్రభుత్వం వెంటనే కొన్ని పనులు ప్రారంభించి, తాలూకా వ్యాప్తంగా రేషన్ షాపులను నెలకొల్పి ఆహార పదార్థాలందచేయాలని, ఈఫసలీ శిస్తు రెమిషన్ ఇస్తూ, వ్యవసాయ ఋణాల వసూళ్లు వాయిదా వేయాలని దశరథరామయ్యగారు రివిన్యూమంత్రికి వ్రాసిన వుత్తరంలో తెలియజేశారు.

నీటివసతులు - పంటలనష్టాన్ని గూర్చి వివరిస్తూ, దశరథరామయ్యగారు, రాపూరుతాలూకాలో ఎక్కువ గ్రామాలకు చెరువులుగాని, ఇతర విధమైన నీటివసతులుగాని లేవని, గత అయిదేండ్లుగా వర్షాభావంవల్ల నూతులలో నీరు కూడా ఎండిపోయి, త్రాగునీటికికూడా కొన్నిగ్రామాల్లో సంకటపడుతున్నారని, మేతలేక పశుగణం అలమటించిపోతున్నదని, బావులలో నీరులేనందువల్ల ఈయేడు సజ్జ, రాగి పండలేదని, రైతులస్థితి హృదయవిదారకంగా వున్నదని, కావున కొన్నిపనులు తక్షణం ప్రారంభించాలని కోరారు.

బలిశంట్లపేటచెరువు, పెన్నేరుచెరువు, సైదాపురంచెరువు, జువ్వలగుంటకాలువ వగైరా చెరువులు; రాపూరులిఫ్ట్స్కీమ్; రాపూరు, వెంకటగిరి; రాపూరు పేమల రోడ్డు పనులు దశరథరామయ్యగారు సూచించిన క్షామనివారణ కార్యక్రమంలో వున్నాయి.

—కొండవీటి నెల్లూరు


★ అతిత్వరలో విడుదల ★




శ్రీరంజని
మాధురీదేవి
శ్రీరామమూర్తి
డాక్టర్ జి. వి. సుబ్బారావు
రేలంగి
కనకం
లంక సత్యం
నటించారు.

★

మాటలు:-
అనిసెట్టి – గిడుతూరి

★

సంగీతం:-
ఓగిరాల

★

డిస్ట్రిబ్యూటర్లు

ఆంధ్ర సీడెడ్:-
నవయుగ ఫిలిమ్స్

★

నైజాం:-
ప్రీమియర్ పిక్చర్స్

# చిత్రజగత్

'మల్లార్'

## చిత్రాలద్వారా మతోద్రేకాన్ని రెచ్చగొట్టడమా?

"కోన్-ఇ-జహోద్" అనే ఒక చిన్న చిత్రాన్ని ఈమధ్య లాహోర్‌లో ప్రదర్శించారు. అచిత్రం అప్రేక్షకుల్ని మతావేశంతో వుర్రూతలూగించింది. పెల్లుబికే వుద్రేకాన్ని రెచ్చగొట్టింది. "అల్లావహో అక్బర్" అన్న బ్రహ్మాండమైన నినాదాలు హాలులో ప్రతిధ్వనించాయి. పాకిస్థాన్ ప్రజల్ని మతావేశంతో భూపి-ఇండియా పాకిస్థానులమధ్య ద్వేషాన్ని లేపి అంతరాలన్నీ తీసుకురావడమే ఈ చిత్ర ప్రదర్శనంయొక్క ఆశయం.

మానవుడిలో మతావేశాన్ని రెచ్చగొట్టడం ద్వారా విజయాన్ని సాధించాలన్న భావం పాకిస్థాన్‌కి వుండడం సూచించిరాదు. అందులో మా చలనచిత్ర పరిశ్రమను అందుకోసం వినియోగించడం ఘోరం.

మనకి తెలిసినంతవరకు పాకిస్థాన్‌లో కూడా ఫిలిం సెన్సారింగ్ కమిటీవుంది. జాతికీ జాతికీ మధ్య ద్వేషాన్ని రగుల్కొలిపే పన్నికేశాలున్న చిత్రాలుకాని, చిన్న చిత్రాలుకాని (టూ రీలర్స్) ప్రదర్శించడాన్ని నిరసించవలసిన బాధ్యతవున్న పాకిస్థాన్ సెన్సార్ సభ్యులు 'కోన్-ఇ-జహోద్'కి సర్టిఫికెట్టు ఎల్లాయిచ్చారో అర్థంకావడంలేదు. షామాన్ స్టుడియోస్‌లో తయారయిన యీచిత్రం భారత పాకిస్థానుల మధ్య కల్లోలాన్ని లేపేదిగావుందన్న వార్తలు యున్నోవచ్చాయి.

మంచికోసం వుపయోగించుకోవలసిన ఈ చలనచిత్రకళను-వైమనస్యాలను పెంపొందించుకోడంకోసం వినియోగిస్తున్నారంటే యెంత బాధపడాలి? భారత పాకిస్థాన్ దేశాల చలనచిత్ర పారిశ్రామికులమధ్య సన్నిహిత సౌహార్ద్ర భావం పెంపొందవలసిన అవసరం ఎంతోవుంది. ఆ అవసరాన్ని, ఆ ఆవశ్యకతనీ పురస్కరించుకొని, ఉభయదేశాల కళాకారులూ, టెక్నీషియన్లూ సమైక్యతను పెంపొందించుకోవాలి. ప్రజలకి అభ్యుదయాన్ని పోసే సమీచీనమార్గంలో చలనచిత్రకళ పురోగమించడానికి నిర్మాతలు కృషిచెయ్యాలి.

రాధా శ్రీరామ్ ఇంతుగా చక్కగా భరత నాట్యం చేసింది. వెన్నిస్‌లో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రథమ బహుమతి పొందిన యీ చిత్రాన్ని భారతదేశంలోని కొన్ని ముఖ్య కేంద్రాల్లో మొన్నమొన్ననే విడుదల చేశారు. దీన్ని కేవలం భారతీయ చిత్రంగానే ఎంచరు. నిర్మాత ఒట్టుపట్టడం వల్ల- ఇది భారతీయ చిత్రంగానే బహుమానాన్ని అందుకొంది. ఈ చిత్రానికి ఢిల్లీలో



భరణీవారి 'ప్రేమ' లో మోతీగా భానుమతి.

సైకిలు తొక్కుతూ ప్రాక్టీసు చేస్తున్నారు. "నేను సైకిల్ రేస్‌లో నెగ్గితే, నెగ్గకపోయినా ఇది మాత్రం (అంటే ఈ ప్రాక్టీసు) నాకు మంచిదే" అంటున్నారతను.

● ఫల్‌కన్ ఫిలిమ్స్‌వారి నిర్మాణంలో వున్న "బాగ్దాద్" చిత్రం బ్రహ్మాండంగా తయారవుతోంది. ఓరియంటల్ దేశాలంగులలో నుంచి ప్రతిబింబిస్తూ, ప్రఖ్యాత నాయకుడూ అయిన రంజన్, ఈచిత్రంలో గొప్పగా నటించడమే కాక, కొన్ని నృత్యాల దర్శకత్వాన్ని కూడా నిర్వహిస్తున్నారు. టికేసిక్ సంస్థానంలో బాగ్దాద్ చిత్రం తాలూకు ఔట్ డోర్ షూటింగ్ గొప్ప సందడులంతో జరుగుతోంది.

## గోపీచంద్ 'సందేశం', 'దాంపత్యం'

జూనాభాయ్ భట్ దర్శకత్వం కింద యీ చిత్రం బొంబాయిలో అయితీసారు. త్వరలో విడుదల చెయ్యడానికి ఫల్‌కన్ ఫిలిమ్స్ అధికారులు కృషి చేస్తున్నారు.

● "ఆన్" అనే హిందీ చిత్రాన్ని, ఇంగ్లీషు భాషలోకి "డబ్" చెయ్యాలన్న ఉద్దేశ్యం కలగగానే, డైరెక్టర్ ప్రొడ్యూసర్ అయిన మెహబూబ్ లండన్ వెళ్లి ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ మాసాంతంలో దిలీప్

భరణీ భానుమతి "ప్రేమ" చిత్రాన్ని విడుదల చేసిందగ్గర, "చండీరాణి" అనే మరొక చిత్రాన్ని ఇందుకు నిర్మాణం ప్రారంభించింది. షూటింగ్ కూడా జరిగింది. పేపర్ వర్కు పూర్తిఅయిందట.

## భరణీవారి "చండీరాణి"

ప్రారంభోత్సవం చేసిన రూక్మిణి సతీమణి "భారత అమెరికా దేశాలమధ్య సౌహార్ద్ర సామరస్యాలను ఈ చిత్రం తీసుకువస్తుందని" ప్రశంసించింది. జీన్ రెనాయిల్ దర్శకత్వం క్రింద ఈ చిత్రం- నిజానికి ఎంతో అపురూపంగా రూపొందింది. ఇది అందరూ చూడాల్సిన చక్కని చిత్రం.

కుమార్ కూడా లండన్ వెడుతున్నాడు. "ఆన్" ఇంగ్లీష్ వర్షన్‌కి సంబంధించిన ముఖ్య విషయాల సంప్రదింపులకే అతను అక్కడికి వెడుతున్నాడు.

● తమిళతార మాధురీదేవి తెలుగు తమిళ భాషల్లో చిత్రనిర్మాణానికి పూనుకుంది. బంగాలీరచయిత బంకించంద్ర ఛటర్జీ రచించిన "కృష్ణకాంతుని మరణశాసనం" అనే నవలని

### ప్రేమ' సుగాత్రిరెండు ముక్కలు...

భరణీవారి 'ప్రేమ' విడుదలైంది. చిత్రం సాంఘికం. కథలో క్రొత్తదనము న్నదిగాని, చిత్రీకరణంలో రానికటుత్వం పోతున్నది. ఇంటర్వెల్ వరకు మందకొడిగాపున్న కథ తర్వాత వడివడిగాసాగిపో తుంది. భానుమతి అద్భుతంగా నటించింది. సుబ్బరామన్ సంగీతం ఏ మాత్రం రంజింప చేయలేకపోయింది. తెలంగి, నాగరాజు పాత్రలకు కథతో సంబంధించిపుండినా, చిత్రంలో అతకకుండా, అపహాస్యంగా వున్నాయి. లింగి ఏ చిత్రానికైనా చిత్రంలో క్రొత్తదనం కనపరుస్తున్నారు. నాగేశ్వరరావు నటనలో చెప్పుకోతగిన మార్పేమీలేదు. సహజచిత్రంగా 'ప్రేమ' మాన్‌పిక్చర్ గాదు, క్లాస్ పిక్చర్ కాదు అని చెప్పవలసి వుంటుంది. పూర్తి సమీక్ష వచ్చేవారం.

ఆధారంగాతీసుకొని, "రోహిణి" అనే సాంఘికాన్ని తియ్యబోతోంది. మద్రాస్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అనేసంస్థ అధికర్త్వంకింద ఈచిత్రం నిర్మించబడుతుంది.

● నవభారత్ పిక్చర్స్ అధ్వర్యంలోని "సి. ఐ. డి." అనే తెలుగు తమిళ ద్విభాషాల చిత్రం - కాళ్లకూరి సదాశివరావుగారి దర్శకత్వంకింద తయారవుతోంది. ఇందులో జమున, లక్ష్మి సి. వరలక్ష్మి నటిస్తున్నారు. నాలుగు పాటలు రికార్డు అయ్యాయి. టి. వి. రాజు సంగీతదర్శకుడు.

● "ప్రగతి చిత్రా" సంస్థ కింద, గోపీచంద్ "సందేశం"-"దాంపత్యం" అనేరెండు చక్కని సాంఘికాల్ని నిర్మించడానికి కృషి చేస్తున్నారు.

| జమీన్ రైతు చందా | |
|---|---|
| సంవత్సరమునకు | 10-0-0 |
| అర్ధసంవత్సరమునకు | 5-0-0 |
| విడిప్రతి | 0-3-0 |

### తాజాకలం

● బొంబాయి అందాలరాణిగా, మిస్ మెహర్ పటేల్ ప్రథమ స్థానంలో ఎన్నికైంది. ద్వితీయ స్థానంలో మిస్. ఖాదెటి డి సూజ నిర్ణయించబడింది ఏప్రెల్ మూడవ తేదీన జరగబోయే 'ఇండియా సుందరి' ఎన్నికకు వీరు వెళ్లబోతున్నారు. ఆవారా దర్శకనిర్మాత అయిన రాజకపూర్, మిస్ మెహర్ తలమీద కిరీటాన్ని పెట్టారు, సినిమానటి నర్గీస్ అందాలరాణి ఎన్నికలో నెగ్గిన కుమారి మనులకు 'జంకె కప్పులను' బహూకరించింది.

● ప్రఖ్యాత భారతీయ నటుడు అశోక్ కుమార్- రాబోయే సైకిల్ పందేలలో పాల్గొంటున్నారు గత పందెంలో నెగ్గిన సైకిల్ ఛాంపియన్ - అశోక్‌కుమార్‌కి ఒక కుంది రేసింగ్ సైకిల్‌ని బహూకరించారు. ప్రతిరోజు ఉదయంపూట అశోక్ ముప్పావుమైళ్లు వరకూ

## కాళ్లకూరివారి 'సి. ఐ. డి'

### ఇండియా అమెరికాల సంయుక్త కృషి "ది రివర్"

భారతదేశంలో ప్రప్రథమంగా తయారయిన టెక్నికలర్ చిత్రం "ది రివర్" ఈ చిత్రాన్ని మిస్టర్ కెన్నెత్ మెక్ ఎల్‌డౌనీ. భారత ఫిలిం పారిశ్రామికుల అమెరికా ఫిలిం పారిశ్రామికుల సంయుక్త సహకారంతో నిర్మించారు. హుగ్లీనది తీరంమీద కాపురం చేస్తున్న ఒక ఆంగ్లకుటుంబానికి సంబంధించిన కథని ఆధారంగా రూమర్ గాడెన్స్ రచించిన చక్కని నవలే ఈ రంగురంగుల చిత్రం. మిస్.

ప్రశ్నోత్తరావళి
11 వ పేజీలో

ఉగాది అభినందనములు

★ ★ ★

నూతన సంవత్సరారంభమున
మా ఖాతాదార్లెల్లరకు శుభాకాంక్షలు

★ ★ ★

కాఫీగింజలు - కాఫీపొడి వెలలు ప్రజలకందుబాటుగా
తగ్గించబడినవి. యథాప్రకారం ప్రోత్సహించ ప్రార్థన

జయకాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

# మద్రాసు మంత్రాంగం

(4 వ పేజీ తరువాయి)

భర్గం దెబ్బతిన్న పరిస్థితుల్లో; తిరువాన్కూర్ కొచ్చిన్‌లో ఒక తీర్మానంపై ప్రభుత్వం ఓడిపోయిన సందర్భం విస్మరించరాని సంగతి. మద్రాసు నాయకులు ఈ తప్పులనే త్రొక్కుతున్నారంటే ఆశ్చర్యంగా వున్నది.

కాంగ్రెస్ నాయకులు అనుసరిస్తున్న యీ అపసవ్య వైఖరి వల్ల ఆంధ్ర దేశంలో కాంగ్రెసు పతనం గాకపోయినా, దక్షిణ ప్రజాస్వామిక శక్తులు బలహీనపడుతున్నాయి. ఆశించని పరాజయాలు సంభవించినప్పుడు కాంగ్రెసు వెంటనే కమ్యూనిస్టేతర పార్టీల సహకారాన్ని కోరి వున్నట్టయితే, దేశమంతటికీ ఫలితాలు జన్మించేవి వుండవు. వాయిదా చేసిన పొరపాటును, కాంగ్రెస్ నాయకులు ఈ నాటికైనా గుర్తించి, సరిదిద్దుకో కుండడం రాష్ట్ర దౌర్భాగ్యమనవలసి వుంటుంది.

కృపలానీ, ప్రజాపార్టీలను కలుపుకొని మంత్రివర్గాన్ని నిర్మిస్తే కాంగ్రెసుకు రాగల అగౌరవమేమి? అవసరము వచ్చినప్పుడే కలుపుకోలేకపోతే, ఆ పార్టీలు తిరిగా కాంగ్రెసులో ప్రవేశించినా ఎలా సమైక్యంగా వ్యవహరించుకోగలుగుతారో ఆ కాంగ్రెసు నాయకులకే తెలియాలి! అఖిల భారత స్థాయిలో వున్న అనుమానాలన్నీ యీ పునాదిలేని కలహాలు కాంగ్రెస్ పోగొడుతున్నదే, ఆ తీర్మానాన్ని కార్యరూపంలో పెట్టుటకు రైతు పార్టీల సహకారంతో కార్యక్రమాన్ని నిర్ణయించి, మద్రాసు ఎందుకు ఆదర్శప్రాయం కాకూడదు!

రాష్ట్రంలో ఇతర పార్టీలను కలిపి కాంగ్రెసు మంత్రివర్గాన్ని ఏర్పరిస్తే, దాని ప్రత్యేక ఫలితాన్ని అనుభవించబోయేది శ్రీ ప్రకాశం గారు కాదు, ఆంధ్ర అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి గారే గనుక గమనించదగిన విషయం. ఆంధ్ర దేశంలో వున్నన్ని పీలికలు, కల్లోలాలు, సమస్యలు తమిళనాడుకు లేవు. తమిళనాడులో కాంగ్రెసు ఈనాడు కొంత దెబ్బతిన్నా, అవసరమైనప్పుడు సమైక్యమైపోగల శక్తి వారి కున్నది గాని, ఆంధ్రలో లేదు. అందువల్ల ఈనాడు ఏ పొరపాటు జరిగినా దానికి వెనుక అందరూ విచారించవలసివుంటుంది.

అందువల్ల ఆంధ్ర కాంగ్రెస్ నాయకులకు మా హృదయపూర్వక విజ్ఞప్తి ఒకటి: ప్రకాశం గారు, అందరూ యిదివరకు పొరపాటు చేశారు. దానికి తగినఫలితాన్ని పొందారు. దాని పర్యవసానంగా, అందరిలో ఒకవిధమైన ఆత్మ పరిశోధన వచ్చింది. అందరికీ అంగీకారమైన విధంగా సహకరించుకొని, మీ అందరికీ గిట్టని వారికి అవకాశం లేకుండా చేయాలనే భావం ఏర్పడింది. అది కార్యరూపం ధరించాలని ప్రజ లాశించారు. అదేమి దురదృష్టమో గాని, మీ వైపునుండి ఎలాటి ప్రోత్సాహకరమైన ప్రయత్నమూ యిప్పటికి జరుగలేదు. ఈనాడైనా మెజారిటీవర్గమైన మీరు చొరవతీసుకొని, అందరి సహకారాన్ని తీసుకునే ప్రయత్నం చేసి, ఆంధ్రదేశాన్ని కమ్యూనిస్టుల చేతికి పట్టకుండా కాపాడవలసిందని ప్రార్థన. అలా జరిగినప్పుడు మాత్రమే ఆంధ్రప్రజలు ఎంతో ఋణపడివుంటారు.

ఈ విషయంలో ఏ కారణంచేతనైనా కృపలానీ లోక్ పార్టీ నాయకత్వం వహించడం సముచితం. లోక్ పార్టీ తీసుకున్న ఈ ధోరణి గాని మరికొన్ని ప్రజాపార్టీలలో ప్రాకిపోయినా సాగించింది. లోక్ పార్టీ చేస్తున్న ఈ ప్రయత్నం గాని, మొన్న మద్రాసులో కార్యవర్గం చేసిన తీర్మానం గాని, అధికార వ్యామోహాలతో గాదు, ప్రజాస్వామ్యానికి ప్రబల శత్రువులైన కమ్యూనిస్టుల పెను ర్మార్గాన్ని అరికట్టడానికే చేసినది వేరుగా చెప్పవలసిలేదు.

కాంగ్రెసు మంత్రివర్గమైనా ఏ రాజాజీ లాంటి వ్యక్తుల నాయకత్వంలో వస్తే దాక్షిణ్యంగా అందరిని కలుపుకొనిపోయి, ఎంతో మెరుగుగా పరిపాలన సాగించగలుగుతారు. కాని ఈ నాడు ఎన్నికైన రాజకీయవేత్తల్లో, ముఖ్యంగా ఆంధ్రులలో, చెప్పుకోదగినవ్యక్తి కనబడదు. ఏ గోపాలరెడ్డిగారి లాంటివ్యక్తి అయినా ఎన్నికైవుంటే ఎంతో బాగుండేది. బెంగాల్లో ఓడిన మంత్రులను తిరిగా నియమించుటకు ఒప్పుకున్నప్పుడు, మద్రాసు విషయంలో అన్యవిధానం అనుసరించవలసిన అవసరం ఏమివచ్చిందో!

కాంగ్రెసు మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసి, ఇతరపార్టీలు సహకరించకపోతే, గవర్నర్ పాలన తప్పదేమో! ——

## పల్లెటూళ్లు

[10 వ పేజీ తరువాయి]

ఏర్పాటుజరగడం ఎంతో అవసరం. డి. యస్. పి. గారు ఈ విషయం తగిన శ్రద్ధ వహించి ఇప్పించ వలసినదిగా కోరుచున్నాము.

— ఈటూరు శ్రీకంఠయ్య.

* * *

### కోడిగుంపల సారాయి

సారాయి కొత్తడం, అమ్మకం విచ్చలవిడిగా సాగుతున్నది. సారాయి తెచ్చి బహిరంగముగా గూడా అమ్ముతున్నారు. పోలీసు వారు కారణమేమో గాని, చూచీచూడనట్లు పోతున్నారు. ఒకటిరెండు కేసులు పట్టుకున్నా కొద్దిరోజుల్లో చేయడంతో నిర్భయంగా సాగుతున్నది. పోలీస్ వారు దీనిని అదుపులో పెట్టవలెను

—టి. వి.



## రైసుమిల్లు విక్రయమునకు యాలము

*

మా గూడూరు తాలూకా కోడూరు మజరా మహాలక్ష్మీపురంలో స. నెం 61–3 లో యుండు పెద్ద రైసుమిల్లు బహిరంగముగా 7–4–1952 తేదీ మధ్యాహ్నం 3 గం॥ యాలము వేయబడును. కొనువారు రావలెను.

1. దుగ్గి ఆంజనేయులు.
2. దుగ్గి పిచ్చయ్య.

26–3–52

## విశాలాంధ్రలో 2-వ వారం

విజయవంతముగా నడుస్తోంది!



భరణీవారి ★ ★

# ప్రేమ

"Love"

భానుమతి...నాగేశ్వరరావు

శ్రీరంజని - ముక్కామల - రేలంగి - శివరావు, సి. యస్. ఆర్ - సీతారాం నటించినది.

సంగీతం : సుబ్బరామన్
కెమరా : కమల్ ఘోష్
మాటలు-పాటలు: కె. జి. శర్మ
ఆర్టు : కె. నాగేశ్వరరావు

స్టుడియో:
వాహినీ
పూర్ణా రిలీజ్:

డైరెక్టర్ : రామకృష్ణ

భరణీ పిక్చర్సు — మద్రాసు_17.


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.